క్లుప్తంగా

ఎక్సైజ్ అధికారుల దాడులు

తుంగతుర్తి : సారాయి తయారీ చేస్తున్న ఇళ్లపై మండల పరిధిలోని దేవునిగుట్ట తండా, రావులపల్లి గ్రామాల్లో ఎక్సైజ్ పోలీసులు, లా అండ్ ఆర్డర్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవునిగుట్టతండాలో లాలమ్మ ఇంట్లో 100లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. అదే విధంగా రావులపల్లి గ్రామంలో చితకుంట్ల ఏకాంత ఇంట్లో 5లీటర్ల సారాను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

మద్దిరాల : గోరెంట్ల గ్రామంలో అక్రమంగా నిల్వచేసిన సారాయిని శనివారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ మధునాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. గోరెంట్ల గ్రామానికి చెందిన పేరబోయిన వెంకటమ్మ సారాయిని అమ్ముతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో వారు తనిఖీలు నిర్వహించారు. 5లీటర్ల సారాయి పట్టుబడడంతో స్వాధీనం చేసుకొని ఆమెపై కేసు నమోదు చేశారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



పూజలు చేస్తున్న భక్తులు

సూర్యాపేట రూరల్ : పిల్లలమర్రి శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. యజ్ఞాచార్యులు మరింగంటి వరదాచార్యుల ఆధ్వర్యంలో శనివారం నూత్తందారి చాత్తుమర్తై, విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రుత్విక్ కరణం, అంకురారోపణ, హోమం, ధ్వజ అవరోహణం, బలిహరణం, గరుడముద్ద, బేరి పూజ, దేవతాహ్వానం, హోమం, నిత్యపూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో చైర్మన్ రాజబాబురెడ్డి, వంశపారంపర్య ధర్మకర్త ఉమ్మెంతల ఆహ్లాదరావు, ఉమ్మెంతల హరిప్రసాదరావు, అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు, దరూరి రాఘవాచార్యులు, గోమఠం రాఘవాచార్యులు, డైరెక్టర్లు చెరుకుపల్లి కృష్ణయ్య, మంగపండ్ల మల్లికార్జున్, కుమ్మరికుంట్ల జానయ్య, చెరుకుపల్లి సైదమ్మ, గంపల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆయా పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోర జలేందర్ అన్నారు. శనివారం గానుగుబండలో బీఆర్ఎస్ గ్రామశాఖ ఉపాధ్యక్షుడు జటంగి రమేష్ ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఓబీసీ మండల అధ్యక్షుడు రామచందర్, కళమ్మ, వెంకన్న, సంతోష్, పద్మ, లింగయ్య, శ్రీను, ముత్తయ్య, వెంకన్న, మహేష్, వెంకటయ్య పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారానికి చర్యలు



బోరు వేయిస్తున్న అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

అర్వపల్లి : అర్వపల్లిలో నీటికి కటకట అనే శీర్షికన శనివారం సాక్షిలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. వెంటనే స్థానిక సంత ఆవరణలో కొత్తగా బోరు వేయించారు. ఈ బోరుకు మోటార్ బిగించి నీటి సమస్య తీర్చనున్నట్లు అధికారులు తెలిపారు. మిగిలిన బోర్లను కూడా ప్లషింగ్ చేయించి నీటి సమస్యను తీర్చనున్నట్లు ఎంపీడీఓ సందీప్‌కుమార్ తెలిపారు.

దెబ్బతిన్న రోడ్డు పరిశీలన

ఆత్మకూర్ (ఎస్) : మండల కేంద్ర ఆవాసం పుప్పాలగూడేనికి ఏడాది క్రితం వేసిన తారు రోడ్డు పగిలిపోవడంతో మండల కాంగ్రెస్ నాయకులు శనివారం ఆ రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు కృపాకర్ రెడ్డి మాట్లాడారు. ఏడాది క్రితం పుప్పాలగూడేనికి వేసిన తారు రోడ్డు నాణ్యత లేకపోవడంతో పగుళ్లు ఏర్పడిందన్నారు. గతంలో అధికార పార్టీ అండదండల కారణంగా కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించలేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ కట్టిన కాళేశ్వరం నుంచి ఆ పార్టీ మండల నాయకులు వేసిన తారు రోడ్ల వరకు అవినీతి కారణంగా పగుళ్లు ఏర్పడుతున్నాయని విమర్శించారు. సంబంధిత కాంట్రాక్టర్‌పై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తంగెళ్ల వీరారెడ్డి, శేఖర్ రెడ్డి, కసగాని లింగయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డును పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి



దురాజ్‌పల్లి : సీపీఎం ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న నాయకులు



దురాజ్‌పల్లి : ఐఎఫ్‌టీయూ, పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో..



సూర్యాపేట టౌన్ : నివాళులర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

దురాజ్‌పల్లి : కేంద్ర ప్రభుత్వ మతోన్మాద విధానాలపై భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని వామపక్ష, ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శనివారం భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయా సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో భగత్ సింగ్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి, జె.నరసింహారావు, దేవర వెంకటరెడ్డి, చినపంగి నరసయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు

ఐఎఫ్‌టీయూ, పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో...

మతతత్వ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలని పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోగుల వీరబాబు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని లెనిన్ నగర్‌లో ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ), భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక, ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి వాజీద్, తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో..

భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పీడీఎస్‌యూ కార్యాలయంలో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, విజయ్‌రెడ్డి, శ్రీకాంత్, ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోగుల వీరబాబు, రాజు, మహేష్, కావ్య, శ్రావణి, సంధ్య పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో..

భగత్‌సింగ్, సుఖ్ దేవ్, రాజ్‌గురులను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా మాజీ నాయకుడు దంతాల రాంబాబు పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవన్‌లో శనివారం వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ నాయకులు చామల అశోక్, బూర వెంకటేశ్వర్లు, నిమ్మల ప్రభాకర్, ఐతగాని కామేష్ పాల్గొన్నారు.

సూర్యాపేటటౌన్ : భగత్ సింగ్ స్ఫూర్తితో సమస్యలపై ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అక్కినపల్లి వినయ్, తాళ్ల వినయ్, తండా రమేష్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

భానుపురి : పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో సూర్యాపేట పూర్వ మిత్రమండలి ఆధ్వర్యంలో శనివారం భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సూర్యాపేట పూర్వ మిత్రమండలి ప్రధాన కార్యదర్శి బయ్య మల్లికార్జున్, సభ్యులు నల్లపాటి అప్పారావు, తస్నీరు యాదగిరి పాల్గొన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడుతాం

భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు చేస్తామని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఇందారపు రాజమల్లయ్య అన్నారు. శనివారం భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ సూర్యాపేట జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తక్కెళ్లపల్లి శ్యామ్ కుమార్, యూత్ ప్రెసిడెంట్ తక్కెళ్లపల్లి ప్రశాంత్, మారగాని సైదులు, జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహ, తిరుమలేష్, శైలజ పాల్గొన్నారు.

తిరుమలగిరి : భగత్‌సింగ్ ఉద్యమ స్ఫూర్తితో ముందుకెళ్లాలని అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పేర్ల నాగయ్య అన్నారు. శనివారం భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కందుకూరి కరుణాకర్, గంగయ్య, నర్సయ్య, భారతమ్మ, రమేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

అర్వపల్లి : తిమ్మాపురంలో శనివారం భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని భగత్‌సింగ్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ విగ్రహానికి ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ (రెవల్యూషన్ ఆఫ్ మారోజు) రాష్ట్ర నాయకుడు చామకూరి నర్సయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీవైఎఫ్ రాష్ట్ర నాయకుడు భానుప్రసాద్, భగత్‌సింగ్ యూత్ క్లబ్ అధ్యక్షుడు చామకూరి యల్లయ్య, ఉపాధ్యక్షుడు తొట్ల నాగరాజు, మహేష్ పాల్గొన్నారు.

అమరుల స్ఫూర్తితో ఉద్యమాలను నిర్మిద్దాం

తుంగతుర్తి : అమరుల స్ఫూర్తితో ఉద్యమాలు నిర్మిద్దామని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పేర్ల నాగయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు జలగం అఖిల్, జలగం పద్మ, నరేష్, లక్ష్మి, మంజుల, గౌతమి, శిరీష పాల్గొన్నారు.

నాగారం : ప్రజా ఉద్యమాల నిర్మాణాలతోనే ఫాసిజంను నిరోధించగలమని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కమిటీ సభ్యుడు వేర్పుల లక్ష్మయ్య అన్నారు. శనివారం పసునూర్ గ్రామంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏర్పుల యాదగిరి, నల్లగంటి యాదగిరి, నల్లగంటి నరేష్, దొంతమల్ల వెంకటేష్, మేనయ్య పాల్గొన్నారు.

మద్దిరాల : రాజ్‌గురు, సుఖ్‌దేవ్, భగత్‌సింగ్ వర్ధంతిని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ దుగ్యాల శేషగిరిరావుల ఆధ్వర్యంలో శనివారం రెడ్డిగూడెంలో నిర్వహించారు. విద్యార్థులకు వారి జీవిత చరిత్రను తెలియజేశారు.

ఆత్మకూర్(ఎస్) : భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు భారత విప్లవోద్యమానికి పునాదులు వేశారని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్ అన్నారు. శనివారం భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా తుమ్మలపెన్‌పహాడ్‌లో ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో గంటా నాగయ్య, కునుకుంట్ల సైదులు, అలుగుబెల్లి వెంకన్న, నల్గొండ నాగయ్య, కంచర్ల నర్సమ్మ, బండి రవి, పిడమర్తి భరత్, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంలో సీపీఎం, ఐఎఫ్‌టీయూ, పీవైఎల్‌ల ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి శంకర్‌రెడ్డి, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి మధు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



దురాజ్‌పల్లి : పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో..



నాగారం : పసునూర్‌లో..



భానుపురి : పూర్వమిత్ర మండలి ఆధ్వర్యంలో..



తుంగతుర్తి : రైతు సంఘం ఆధ్వర్యంలో..



తిరుమలగిరి : రైతు సంఘం ఆధ్వర్యంలో..



అర్వపల్లి : భగత్ సింగ్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో..



నూతనకల్ : ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో..



ఆత్మకూర్ (ఎస్) : తుమ్మలపెన్‌పహాడ్‌లో..

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన



మాట్లాడుతున్న ఎస్ఐ మహేంద్రనాథ్

సూర్యాపేటటౌన్ : విద్యార్థులు సైబర్ మోసాల నియంత్రణపై అవగాహన కలిగి ఉండాలని సూర్యాపేట పట్టణ-2 ఎస్ఐ మహేంద్రనాథ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలలో జిల్లా షీ టీమ్స్, పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలు, షీటీమ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళల, విద్యార్థుల రక్షణ చట్టాలు, విద్యా విధానాలు, సమస్యలను అధిగమించడం, సోషల్ మీడియా, ఇంటర్నెట్ సద్వినియోగం వంటి తదితర అంశాలపై వివరించారు. ఒత్తిడిని అధిగమించి లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో సూర్యాపేట షీ టీమ్స్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్, జయ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, షీ టీం హెడ్ కానిస్టేబుల్స్ జాఫర్, యల్లారెడ్డి, శివరాం, కళాబృందం ఇన్‌చార్జ్ యల్లయ్య, గోపి, చారి, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

నీటి సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిది



ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

సూర్యాపేటటౌన్ : నీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాత్రి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాలుర పాఠశాలలో నీటి సంక్షరణ-పొదుపు, నీటి కాలుష్యం - నివారణ అంశాలపై విద్యార్థులు వివిధ ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థులు చేసిన ప్రాజెక్టులు, ప్రయోగాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ హాజరై మాట్లాడారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోలు, పుస్తక బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జేవీవీ జిల్లా అధ్యక్షుడు గోళ్లమూడి రమేష్ బాబు, తల్లాడ రామచంద్రయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగరాజు, శ్రీరామ్, ఆంజనేయులు, వల్లపట్ల దయానంద్, షేక్ జాఫర్, సోమ సురేష్ కుమార్, జిల్లేపల్లి జానయ్య, యాదగిరి, సైదులు, సునీత, మల్లిక పాల్గొన్నారు.

'క్షయ' నివారణపై అవగాహన ర్యాలీ



పెన్‌పహాడ్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

పెన్‌పహాడ్ : క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మండల వైద్యాధికారి స్రవంతి కోరారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలో వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వారు వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆమె కోరారు. బరువు తగ్గడం, నిరంతరం దగ్గు, రాత్రిపూట చమటలు పట్టి జ్వరం వస్తున్నట్లు ఉంటే సంబంధిత వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్షయ వ్యాధిని ప్రాథమిక స్థాయిలోనే గుర్తిస్తే ప్రాణాంతకమైనది కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఊరుకొండ జానకమ్మ, పీహెచ్ఎన్ అనంతలక్ష్మి, హెచ్ఈఓలు శ్రీనివాస్, చంద్రశేఖరరాజు, సూపర్‌వైజర్ సైదులు, ఏఎన్ఎం వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని సూర్యానాయక్‌తండా ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులుగా వివిధ వేషధారణల్లో అలరించారు. ప్రతిభ చూపిన వారికి ఉపాధ్యాయులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.చంద్రారెడ్డి, ఉపాధ్యాయురాలు ఎస్.సరస్వతి, తండావాసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ఉపాధ్యాయులు

పుస్తకాల పంపిణీ

సూర్యాపేటటౌన్ : తెలంగాణ అమరుడు కొండేటి వేణుగోపాల్‌రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని నవోదయ పాఠశాలలో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షుడు కుసుమ సిద్ధారెడ్డి మాట్లాడారు. జాతీయ నాయకుల చరిత్రపై అవగాహన కల్పించారు. జాతీయ నాయకుల పుస్తకాలను అందజేశారు.

గ్రామాల్లో అధికారుల సందర్శన

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని అర్వపల్లి, గోపాలపురం గ్రామాలను శనివారం జిల్లా వ్యవసాయ అధికారి, మండల ప్రత్యేక అధికారి జి. శ్రీధర్‌రెడ్డి, ఎంపీడీఓ డి.సందీప్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మహేష్ సందర్శించారు. గోపాలపురంలో మిషన్ భగీరథ నీటితో ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను నింపించారు. మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నందున నీటి సమస్య తీరుతుందని అన్నారు. అర్వపల్లిలో కూడా రక్షిత మంచినీటి పథకాలను పరిశీలించారు. నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రావణి, యాగానందం, నర్సయ్య, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ.. నగదు పట్టివేత



సూర్యాపేట క్రైం : తనిఖీ చేస్తున్న పోలీసులు



తిరుమలగిరి : వెలిశాల చెక్ పోస్టు వద్ద..

సూర్యాపేట క్రైం : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద పోలీసులు శనివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. తనిఖీల్లో హైదరాబాద్ నుంచి భీమారం వెళ్లే కారులో రూ. లక్ష పట్టుకున్నట్లు ఎస్ఐలు మహేందర్, అల్లుబెల్లి జగన్ మోహన్‌రెడ్డిలు తెలిపారు.

తిరుమలగిరి : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తిరుమలగిరి మండలం వెలిశాల చెక్ పోస్టు వద్ద పోలీసులు శనివారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. తొండ గ్రామానికి చెందిన సోమనరసయ్య వద్ద రూ.50,200 నదగదును పట్టుకున్నట్లు ఎస్ఐ సత్యానారాయణ తెలిపారు.

పెన్‌పహాడ్ : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నాగులపాటి అన్నారం బ్రిడ్జి సమీపంలో శనివారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవీందర్ మాట్లాడుతూ ఆటోలో ప్రయాణిస్తున్న వ్యక్తి రూ. 57,600 నగదును తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

తుంగతుర్తి : పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతన జీఓను విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలో సీఐటీయూ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో కార్మికులంతా ఏకమై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించేందుకు సిద్ధం కావాలని అన్నారు. మోదీ ప్రధాన మంత్రి అయ్యాక 20కోట్ల మంది కార్మికులు ఉపాధిని కోల్పోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు, చెరుకు యాకలక్ష్మి, వడ్డె సైదయ్య, అవిలయ్య, బాబు, శ్రీధర్‌రావు, యాదగిరి, వెంకటేశ్వర్లు, వెంకన్న, జానకి రాములు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నెమ్మాది వెంకటేశ్వర్లు

బాధిత కుటుంబాలకు ఎల్ఓసీ అందజేత



నాగారం : హైదరాబాద్‌లో ఎల్ఓసీని అందజేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన బొబ్బలి కృష్ణయ్య కుమార్తె బొబ్బలి మనీష గత కొన్ని రోజులుగా కంటి చూపు సమస్యతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఈ విషయాన్ని మండల కాంగ్రెస్ నాయకులు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి బాధితురాలి చికిత్స కోసం రూ.2లక్షల ఎల్ఓసీని మంజూరు చేయించారు. శనివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసీ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పానుగంటి నర్సింహారెడ్డి, వల్లాల భానుప్రకాశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



మద్దిరాల : హైదరాబాద్‌లో ఎల్ఓసీ పత్రాన్ని అందజేస్తున్న మందుల సూర్య

రూ.2,50,000 ఎల్ఓసీ అందజేత

మద్దిరాల : మండల పరిధిలోని చిన్ననెమిల గ్రామానికి చెందిన ఆర్.వెంకటమ్మ అనారోగ్యం కారణంగా సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకుంది. దీంతో ఆమెకు ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో మంజూరైన రూ.2,50,000ల ఎల్ఓసీని ఎమ్మెల్యే కుమారుడు మందుల సూర్య శనివారం బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ చందుపట్ల గ్రామశాఖ అధ్యక్షుడు ఎమ్మెల్యే మందుల సామేల్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సెంటర్లను అభివృద్ధి చేయాలి

సూర్యాపేట : సూర్యాపేట పట్టణంలో జాతీయ రహదారిపై ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్‌రాం విగ్రహాల సెంటర్లను అభివృద్ధి చేయించాలని విగ్రహాల పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు గుద్దేటి యల్లయ్య మాదిగ శనివారం ఒక ప్రకటనలో అధికారులను కోరారు. 2012 నుంచి ఆదిజాంభవ అరుంధతి కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మున్సిపల్ కౌన్సిల్‌లో ఇప్పటి వరకు మూడు సార్లు తీర్మానం చేయించి ఉన్నతాధికారులకు పంపించినట్లు తెలిపారు. అయినా ఇప్పటి వరకు వాటి సమీపంలోని కట్టడాలను తొలగించి రోడ్లను విశాలంగా చేయలేదని పేర్కొన్నారు. కట్టడాలకు సంబంధించిన వ్యక్తులు ఎస్‌హెచ్ఏఐ నుంచి పరిహారం కూడా పొందారని పేర్కొన్నారు. ఏప్రిల్ 5, ఏప్రిల్ 14న అంబేద్కర్, జగ్జీవన్‌రాంల జయంతి వేడుకలు జరగనుండటంతో రాష్ట్ర, కేంద్ర మంత్రులు పాల్గొననున్నారని.. ఆ లోగా ఆయా సెంటర్లను అభివృద్ధి చేయించాలని కోరారు. ఆయా సెంటర్లలో ఉన్న విగ్రహాల చుట్టూ వాటర్ పౌంటెయిన్‌లు, వారి పేర్లపై మినీ గార్డెన్‌లను ఏర్పాటు చేయించాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలను ఎండగట్టాలి



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

దురాజ్‌పల్లి : దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీని కొనసాగిస్తూ నిరంకుశ పాలన సాగిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల వేళ దేశంలో ప్రతిపక్ష పార్టీల నేతలపై జరుగుతున్న దాడులు, అరెస్టులను నిరసిస్తూ సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని నల్లాల బావి సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఇండియా కూటమిని విచ్ఛిన్నం చేయడానికే ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు ఎలుగూరి గోవిందు, జె.నరసింహారావు, దేవరం వెంకట్‌రెడ్డి, చినపంగి నరసయ్య, దనియాకుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఇసుక డంప్ సీజ్

తిరుమలగిరి : తాటిపాముల గ్రామ పరిధి శ్రీరాం తండాలోని ఓ మామిడి తోటలో అక్రమార్కులు 150 ట్రిప్పుల ఇసుకను నిల్వ చేశారని ఆర్ఐ ప్రసన్న తెలిపారు. శనివారం ఇసుక డంప్‌లను పరిశీలించి మాట్లాడారు. ఎలాంటి అనుమతులు లేకుండా బిక్కేరు వాగు నుంచి ఇసుకను తరలించి డంప్‌లు చేశారని తెలిపారు. అనంతరం ఇసుక డంప్‌లను సీజ్ చేశారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆమె వెంట ఏఆర్ఐ సుజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల తనిఖీ

అర్వపల్లి : అర్వపల్లిలోని కేజీబీవీ, జెడ్పీహెచ్ఎస్ పదో తరగతి పరీక్ష కేంద్రాలను శనివారం జిల్లా వ్యవసాయ అధికారి జి. శ్రీధర్‌రెడ్డి, జిల్లా పరీక్షల కామన్‌బోర్డు అధికారిణి కళారాణి, ఎంఈఓ బాలునాయక్ సందర్శించారు. పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌లు, డీఓలు భాస్కర్, రామారావు, వెంకటేశ్వర్లు, వెంకన్న, సిబ్బంది యోగాచార్య డాక్టర్ పగిళ్ల సైదులు, రాచకొండ ప్రభాకర్ పాల్గొన్నారు.

పశు వైద్యశిబిరం

అర్వపల్లి : పశువులకు రైతులు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ బి.అర్జున్ కోరారు. తిమ్మాపురంలో శనివారం 200 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వీఎల్ఓ కేఎస్ఎస్ పద్మ, సిబ్బంది యాదగిరి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

నారాయణపురం సొసైటీ నూతన అధ్యక్షుడిగా మట్టయ్య

చిలుకూరు : నారాయణపురం ప్రాథమిక సహకార సంఘం తాత్కాలిక అధ్యక్షుడిగా దేశబోయిన మట్టయ్య శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు సంఘం చైర్మన్‌గా ఉన్న సైదులు అవినీతికి పాల్పడుతూ సొంత అవసరాల కు సంఘంలోని నగదును వాడుకున్నట్లు పలువురు డైరెక్టర్లు జిల్లా అధికారికి ఫిర్యాదు చేశారు. విచారణలో డబ్బులు దుర్వినియోగం చేసినట్లుగా రుజువుకావడంతో అతడిని చైర్మన్ విధుల నుంచి తొలగించారు. సంఘం తాత్కాలిక అధ్యక్షుడిగా మట్టయ్య ను నియమిస్తూ జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు.